కాంగ్రెస్ హామీలతో నిరుద్యోగులకు అన్యాయం

- సత్యాగ్రహ దీక్షలో దాసరి ఉష

పెద్దపల్లి, జూలై5 (నమస్తే తెలంగాణ)/పెద్దపల్లి కమాన్: నిరుద్యోగులకు మద్దతుగా బీఆర్ఎస్ నాయకురాలు దాసరి ఉష శాంతినగర్ లోని తన నివాసంలో శుక్రవారం సత్యగ్రహ దీక్ష చేపట్టారు. ఆమెను అక్రమంగా హౌస్ అరెస్ట్ చేయడంతో ఇంట్లోనే స దీక్ష చేపట్టారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కాంగ్రెస్ అసెంబ్లీ ఎన్నికల ముందు 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి ఇప్పుడు ఖాళీలను భర్తీ చేయకుండా మోసం చేసిందని విమర్శించారు. గ్రూప్ -2ను పోస్ట్ ఫోన్ చేయాలని, గ్రూప్ -1లో 1: 100 నిష్పత్తి ప్రకారం మెయిన్స్‌కి ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగులను మోసం చేస్తే తెలంగాణ యువకుల ఆగ్రహం ఎట్లుంటుందో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చూ స్తారని హెచ్చరించారు. నిరుద్యోగుల పక్షాన బీఆర్ఎస్ శాంతియుతంగా చేస్తున్న పోరాటాన్ని ఆపడానికి అక్రమ అరెస్ట్‌లు చేస్తున్నారని మండిపడ్డారు. అక్రమ అరెస్టులకు భయపడేది లేదని, పోరాటాన్ని కొనసాగిస్తామని తేల్చిచెప్పారు. దాసరి ఉష సత్యగ్రహ దీక్షకు మాదిగ శక్తి సామాజిక నేత బొంకూరి సన్ని సంపూర్ణ మద్దతు తెలిపారు.

విద్యార్థి నాయకుల ముందస్తు అరెస్ట్

ధర్మారం,జూలై5: విద్యార్థి సంఘాలు టీజీపీఎస్సీ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు గురువారం రాత్రి ధర్మారంలో బీ ఆర్ఎస్వీ మండలాధ్యక్షుడు దేవి వంశీ కృష్ణ, దొంగతుర్తిలో జిల్లా నాయకుడు బండి సురేశ్‌ను ముందస్తు అరెస్ట్ చేశారు. శుక్రవారం మధ్యాహ్నం విడుదల చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. రేవంత్ సర్కారు ఉద్యోగాలను భర్తీ చేయకుండా నిరుద్యోగుల నోట్లో మట్టికొడుతున్నదని ఆరోపించారు.

యైటింక్లయిన్ కాలనీ, జూలై 5: టీజీపీఎస్సీ ముట్టడి నేపథ్యంలో పట్టణంలోని వి ద్యార్థి, యువజన నాయకులను గోదావరిఖని టూ టౌన్ పోలీసులు ముందస్తు అరెస్ట్ చేశా రు. ఈమేరకు అర్ధరాత్రి విద్యార్థి నాయకుల ఇళ్లలోకి వెళ్లి అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు కాగా, ఈ అక్రమ అరెస్టులను విద్యార్థి, ప్రజా సంఘాల నాయకులు, బీఆర్ఎస్ నాయకులు ఖండించారు. అరెస్టయిన వారిలో బీఆర్ఎస్వీ అధ్యక్షుడు పులి రాకేశ్, టీఎన్ఎస్ఎఫ్ నేత వాజిద్ ఉన్నారు.

నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు..

మంథని, జూలై 5: ప్రభుత్వం నిర్బంధాలతో ఉద్యమాలను ఆపలేదని సీపీ పార్టీ జిల్లా కమిటీ సభ్యుడు బూడిద గణేశ్ అన్నారు. నిరుద్యోగ జేఏసీ తలపెట్టిన చలో హైదరాబా ద్ కార్యక్రమం, బొగ్గు బ్లాక్‌ల వేలం ఆపాలని సీపీఎం పార్టీ నిర్వహించే కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమాలకు వెళ్లకుండా పోలీసులు గణేశ్, ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు బందెల రాజుకుమార్‌లను గురువారం సాయంత్రం అరెస్టు చేసి శుక్రవారం మధ్యాహ్నం విడిచి పెట్టారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయ న మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముం దు ఇచ్చిన హామీ మేరకు జాబ్ క్యాలెండర్ ను వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. బద్రి దేవేందర్ ఉన్నారు.

అక్రమ అరెస్ట్‌లపై ఖండన

జ్యోతినగర్, జూలై 5: బొగ్గు బ్లాకుల వేలానికి వ్యతిరేకంగా పెద్దపల్లి కలెక్టరేట్ వద్ద ధర్నాకు దిగిన కార్మిక సంఘ నాయకుల అరెస్టును సీపీఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ పెద్దపల్లి జిల్లా కమిటీ ఖండించింది. ఎన్టీపీసీలో ఐఎఫ్‌టీయూ అనుబంధ సంఘాల నాయకులు చిలుక శంకర్, రామగుండంలో సమ్మెట తిరుపతిని అరెస్ట్ చేయడం బాధాకరమన్నారు. నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని న్యూడెమోక్రసీ జిల్లా కమిటీ నాయకులు కే రాజన్న తేల్చిచెప్పారు.

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ సంగిడి సుజాత W/o సంజీవరెడ్డి, వృత్తి బిజినెస్, వయస్సు 39, H.No.10-111/9/సి, శ్రీరాంపూర్ మం॥శ్రీరాంపూర్ జి॥పెద్దపల్లి శ్రీరాంపూర్ గ్రామము (2015 011) యందలి ఇల్లు నెంబర్ 10-111/9/15 (గ్రామ కంకంలోని ఇల్లు) విస్తీర్ణము:357.77 చదరపు గజములు సరియగు 299.14 చదరపు మీటర్లు గల స్థలములో (10) సంవత్సరములు క్రితం నిర్మించబడిన 250.25 చదరపు ఏ.సి.సి. కప్పు నిర్మాణత గల ఇంటికి ప్లాను జత పరిచిన ప్రకారము హద్దులు:
తూర్పు : దానము చేసిన వారి ఖాళీ స్థలము
పడమర : 12ఫీట్ల వెడల్పు గల దారి
ఉత్తరం : బానుక మల్లయ్య గారి ఖాళీ స్థలము
దక్షిణం : దానము చేసిన వారి ఖాళీ స్థలము
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వాసిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానికానికి తెలియజేయునది ఏమనగా, శ్రీ మానుపాటి శైలజ W/o శ్రీనివాస్, వృత్తి బిజినెస్, వయస్సు 28, నివాసము H.No. 3-106/4, ఈసాల తక్కలపల్లి పాలకుర్తి మం॥ జి॥ పెద్దపల్లి. ఈసాల తక్కలపల్లి గ్రామము శివారు కోడ్ నెంబరు.2007029, పరిధిలోని సర్వేనెం.164/15/1లో విస్తీర్ణము:363.00 చదరపు గజములు సరియగు 303.51 చదరపు మీటర్లు గల ఖాళీ స్థలమునకు ప్లాన్ జతపరిచిన ప్రకారము హద్దులు:
తూర్పు : దానము ఇచ్చిన వారి ఖాళీ స్థలము
పడమర : 6-00 ఫీట్ల వెడల్పు గల దానము తీసుకున్నవారి మరియు మానుపాటి రమేష్ గారి జాయింట్ పాత్తుల దారి మరియు మానుపాటి రమేష్ గారి ఇల్లు
ఉత్తరం : మిట్ట లక్ష్మయ్య గారి భూమి
దక్షిణం : శబ్బీర్ గారి ఇల్లు
కల దానిని యజమాని అయి ఉండి సంపూర్ణ స్వాధీనములో ఉండి నాక్లయింట్ మెస్సర్స్ శ్రీరామ్ ఫైనాన్స్ లిమిటెడ్ బ్రాంచ్ పెద్దపల్లి వారి వద్ద తనఖా పెట్టుచున్నారు. కావున ఎవరికైనా ఎలాంటి హక్కులు కానీ ఆక్షేపణలు కానీ ఉన్న యెడల ఈ ప్రకటన వెలువడిన (7) రోజుల లోపల ఈ క్రింది చిరునామాకు తెలియజేయగలరు.
ఇట్లు: Sd/- పిన్నింటి అశోక్, అడ్వకేట్,
ఇ.నెం.3-7-852/1.వాసిలాలపల్లి,కరీంనగర్ సెల్: 9849331558

పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న కార్మిక సంఘాల నాయకులు

బొగ్గు బ్లాకుల వేలాన్ని ఆపాల్సిందే

- సింగరేణికే గనులు కేటాయించాలి
- కార్మిక సంఘాల నాయకుల డిమాండ్
- పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట మహాధర్నా

బైక్‌ర్యాలీగా కలెక్టరేట్‌కు తరలివస్తున్న కార్మికులు

పెద్దపల్లి, జూలై 5(నమస్తే తెలంగాణ)/పెద్దపల్లి: బొగ్గు బ్లాకుల వేలాన్ని నిలిపివేసి ఆ గనులను సింగరేణికే కేటాయించాలని డిమాండ్ చేస్తూ వామపక్ష పార్టీల కార్మిక సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. సింగరేణి గనుల ప్రైవేటీకరణను నిరసిస్తూ పెద్దపల్లి కలెక్టరేట్ ఎదుట మహాధర్నా నిర్వహించారు. గోదావరిఖని, యైటింక్లైన్‌కాలనీ, సెంటినరీకాలనీల్లోని కార్మికవాడల నుంచి ఎర్రజెండాలతో పెద్ద సంఖ్యలో తరలివచ్చిన కార్మికులు కలెక్టరేట్‌ను ముట్టడించారు. మోడీ సర్కారుకు వ్యతిరేకంగా నినదించారు. ఏఐటీయూసీ, సీఐటీయూ, సీపీఐఎంఎల్ న్యూడెమక్రసీ, ఐఎఫ్‌టీయూ నాయకులు పాల్గొని మాట్లాడారు. కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్‌రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణలో ఉన్న నూతన బొగ్గు గనులను వేలం వేయకుండా సింగరేణికి ఇతర రాష్ట్రాలకు ఇచ్చిన విధంగా నామినేషన్ పద్ధతిలో ఇవ్వాలన్నారు. మన గనులు మనకు దక్కేవరకు పోరాటం ఆపబోమని హెచ్చరించారు. జూలై 8నుంచి 12 వరకు సింగరేణి వ్యాప్తంగా అన్ని జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద రిలే నిరాహారదీక్షలు, జూలై 10న జనరల్ మేనేజర్ కార్యాలయాల వద్ద భారీ ఎత్తున ధర్నా చేస్తామన్నారు. జూలై 17న హైదరాబాద్‌లో వేలం వేసే ఆఫీసు ఎదుట ధర్నా చేసి అడ్డుకుంటామని తేల్చిచెప్పారు. కార్యక్రమంలో సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి రాజ్‌కుమార్ సీపీఐ పెద్దపల్లి జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం, సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు, పెద్దపల్లి ఏరియా సెక్రటరీ సీపెల్లి రవీందర్, ఐఎఫ్‌టీయు నేతలు కే విశ్వనాథం సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ నేత దుర్గయ్య, ఏఐటీయూసీ నేతలు కడారి సునీల్, వైవీ రావు, ఎల్ ప్రకాశ్, గౌతమ్ గోవర్ధన్, గోషిక మోహన్, మడ్డి ఎల్లయ్య, ఆరెల్లి పోచం, జిగురు రవి, ఎమ్మార్సీ రెడ్డి ,కే కనకరాజ్, తాళ్లపెల్లి మల్లయ్య, కోడం స్వామి, కుమారస్వామి, ఆర్ల సందీప్ పాల్గొన్నారు.

కొత్త బ్లాకులను సింగరేణికే అప్పగించాలి..

135ఏండ్ల చరిత్ర కలిగిన సింగరేణికి కొత్త సింగరేణి బ్లాకులను బేషరతుగా సింగరేణికే అప్పగించాలి. గతంలో కొన్ని బ్లాకులను కార్పొరేట్లకు ఇస్తే నష్టపోయిన విషయాన్ని గుర్తించి నిర్ణయం తీసుకోవాలి. బొగ్గు బ్లాకులను సింగరేణికి కాకుండా ఇతరులకు అప్పగిస్తే కార్మికులు, వామపక్ష పార్టీలు ఒక్కటై ఉద్యమిస్తాం. ఏపీలోని వైజాగ్ స్టీల్‌ను కాపాడు కున్న తరహాలోనే సింగరేణిని రక్షించుకుంటాం.

-కొరిమి రాజ్‌కుమార్, ఏఐటీయూసీ కార్యదర్శి

గని కార్మికుల పొట్టగొట్టద్దు..

మోడీ సర్కారు కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేసే విధానాలను మానుకోవాలి. బొగ్గు గనులను నమ్ముకొని జీవిస్తున్న వేలాది కార్మికులకు న్యాయం చేయాలి. కార్మికుల పొట్ట కొట్టి వద్దు. సింగరేణి బొగ్గు నిక్షేపాలను కనుక్కుంటే వాటిని కేంద్రం అప్పనంగా ఆదానీ, అంబానీలకు దోచి పెట్టే ప్రయత్నాలను మానుకోవాలి. ఓపెన్ టెండర్ లేకుండానే సింగరేణికి కొత్త బ్లాకు బొగ్గు గనులను అప్పగించాలి.

-ఎరవెల్లి ముత్యంరావు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి.

బతుకు పోరాటం..

సింగరేణి కార్మికులు ప్రాణాలను ఫణంగా పెట్టి బొగ్గును వెలికి తీస్తున్నారు. అలాంటి కార్మికుల పొట్ట కొట్టే ప్రయత్నాలు బీజేపీ ప్రభుత్వం చేస్తున్నది బొగ్గు గనులను ప్రైవేటీకరణ చేస్తే భవిష్యత్తులో సింగరేణి కార్మికులు రోడ్డున పడే అవకాశం ఉన్నది. కార్మికులు నిప్పురవ్వల్లా మారి కేంద్ర ప్రభుత్వాన్ని దహించే దాకా రానీయొద్దు.

-వైవీ రావు, ఏఐటీయూసీ నాయకుడు.

వేలంతో మూతపడే ప్రమాదం..

తెలంగాణలోని బొగ్గు గనుల వేలం ద్వారా ప్రైవేట్ వారికి దక్కితే సింగరేణి మూతపడే ప్రమాదం ఉన్నది. కాబట్టి వేలం పాట ఆపాలి. తెలంగాణలో ఉన్న నూతన బొగ్గు గనులను సింగరేణికి ఇవ్వాలి. బీజేపీ ప్రభుత్వం దేశంలో ఉన్న బొగ్గు గనులను కోల్ ఇండియా, సింగరేణికి ఇవ్వకుండా వేలం ద్వారా ప్రైవేటు వారికి ఇచ్చేందుకు చర్యలు ప్రారంభించింది. తెలంగాణ బిడ్డగా ఉన్న కేంద్ర మంత్రి కిషన్ రెడ్డికి చిత్తశుద్ధి ఉంటే సింగరేణి రక్షణకు పాటుపడాలి.

-తాండ్ర సదానందం, సీపీఐ జిల్లా కార్యదర్శి పెద్దపల్లి.

సర్కారు నిర్లక్ష్యంతోనే కూలిన గార్డర్లు

గార్డర్లను పరిశీలించిన తర్వాత మాట్లాడుతున్న పుట్ట మధూకర్

ముత్తారం, జూలై 5: కాంగ్రెస్ సర్కారు నిర్లక్ష్యంతోనే ఓడేడ్‌పై నిర్మిస్తున్న వంతెనపై గార్డర్లు కూలిపోయాయని, ఇందుకు నైతిక బాధ్యత ప్రస్తుత మంథని ఎమ్మెల్యేదేనని మా జీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ ఆరోపించారు. వంతెన వద్ద కూలిన ఐదు గార్డర్లను శుక్రవారం ఆయన పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ఎంపీ ఎన్నికల సమయంలో ఓడేడ్ వంతెన వద్ద మూడు గార్డర్లు గాలికి కూలిపోయాయని, పరిశీలించిన మం ధని ఎమ్మెల్యే తగిన చర్యలు తీసుకోలేదని ఆక్షేపించారు. ఈ పరిస్థితుల్లోనే మళ్లీ గార్డర్లు కూలిపోయాయన్నారు. వంతెన నిర్మాణానికి వచ్చిన ఎమ్మెల్యే నిర్మాణంలో అవినీతి జరిగిందని, మొత్తం బయటకు తీస్తానంటూ మాట్లాడాడని, మళ్లీ అటువైపు కన్నెత్తి కూడా చూడలేదన్నారు. మంత్రిగా దోచుకోవడంపై ఉన్న దృష్టి ప్రజా సమస్యలపై లేదని విమర్శించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలో బ్రిడ్జి నిర్మాణానికి రూ.50కోట్ల నిధులు తీసుకువచ్చామని, అయితే త్రీ పర్సెంట్ లెస్‌తో టెండర్ దక్కించుకున్న కాంట్రాక్టర్ అలసత్వం వల్ల మధ్యలోనే పనులు ఆగిపోయాయన్నారు. మంథనిలో మట్టి, ఇసుక, ల్యాండ్ మాఫియాకు తెరలేపారన్నారు. తాను ఎమ్మెల్యేగా గెలిచిన తర్వాత పెద్దంపేట, మోదెడు ప్రజల కష్టాలను గుర్తించి బ్రిడ్జి నిర్మాణాలు చేశామని గుర్తుచేశారు. బీఆర్ఎస్ నాయకులు జక్కుల ముత్తయ్య, సుధాటి రవీందర్‌రావు, గుజ్జుల రాజిరెడ్డి, నూనె కుమార్, అశోక్, నాంపాని సమ్మయ్య, ఎర్రం సదానందం, గాదం శ్రీనివాస్, పూదరి మహేందర్, రామగళ్ల మహేందర్, గర్రెపల్లి పాపారావు, రమేశ్, శ్రీనివాస్, గిరి వీరేందర్ ఉన్నారు.

నాటిన ప్రతి మొక్కనూ రక్షించాలి

మంథని: మొక్కలు నాటుతున్న మంథని మున్సిపల్ పాలకవర్గ సభ్యులు

పెద్దపల్లి, జూలై5: వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను రక్షించాలని మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ ప్రజలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మున్సిపల్ ఆఫీసులో మున్సిపల్ సిబ్బంది, మెప్మా ఆర్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ, పట్టణంలోని అన్ని వార్డుల్లో కౌన్సిలర్ ఆధ్వర్యంలో ప్రతి ఇంటికీ ఆరు మొక్కలు పంపిణీ చేయాలన్నారు. విద్యుత్ లైన్ల కింద, మంచినీటి పైప్‌లైన్ల పైన మొక్కలు నాటవద్దన్నారు. మున్సిపల్ మేనేజర్ శివప్రసాద్, ఏఈ సతీశ్ ఉన్నారు.

విరివిగా మొక్కలు నాటాలి

ఓదెల, జూలై 5: ప్రతిఒక్కరూ విరివిగా మొక్కలు నాటాలని స్పెషల్ ఆఫీసర్ ప్రవీణ్ కుమార్‌రెడ్డి సూచించారు. కనగర్తి హైస్కూల్‌లో శుక్రవారం వన మహోత్సవం లో మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ చెట్లతోనే మానవవాళి మనుగడ సాధ్యమని చెప్పారు. అనంతరం అమ్మ ఆదర్శ పాఠశాల ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించారు. ఇందులో ఎంపీడీవో తిరుపతి, ఎంపీవో భాస్కర్, ఏపీఎం లతామంగేశ్వరి, కార్యదర్శి ముత్యాల సందీప్, హెచ్ఎం రమేశ్ పాల్గొన్నారు.

మొక్కలు నాటిన మున్సిపల్ పాలకవర్గం

మంథని, జూలై 5: వన మహోత్సవంలో భాగంగా స్థానిక క్రీడా మైదానంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో మున్సిపల్ చైర్పర్సన్ పెండ్రి రమా సురేశ్‌రెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం మొక్కలు నాటారు. ఇందులో మున్సిపల్ కమిషనర్ గుట్టల మల్లికార్జున స్వామి, వైస్ చైర్మన్ శ్రీపతి బాణయ్య, కౌన్సిలర్లు కొట్టే పద్మా రమేశ్, వీకే. రవి, గుండా విజయలక్ష్మీ పాపారావు, కో-ఆప్షన్ సభ్యుడు గట్టు రాధాకృష్ణ పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED
WANTED
jobs Apply Now!
★హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ని చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి భోజనం జీతం 16K to 18K ఏజెంట్ కమిషన్ 6K. 9640258899, 9640468899.
NT-325758

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
Cell: 91827 77571

రిటైర్డ్ కార్మికుడి ఔదార్యం

యైటింక్లయిన్ కాలనీ, జూలై 5: సింగరేణి ఆర్జీ-2 ఓసీపీ-3లో ఈపీ ఆపరేటర్‌గా పని చేసి విరమణ పొందిన టీబీజీకేఎస్ సెక్రెటరీ బేతి చంద్రయ్య ఔదార్యం చాటాడు. తాను పని చేసిన ప్రాజెక్టులోని అమ్మవారి గుడి పునర్నిర్మాణానికి శుక్రవారం తన ఒక నెల పెన్షన్ రూ.25,116 విరాళమిచ్చారు. ఇందుకు సంబంధించిన నగదును ఆలయ బాధ్యులకు అందజేశారు. కార్యక్రమంలో ప్రాజెక్టు అధికారి మధుసూదన్, టీబీజీకేఎస్ ఉపాధ్యక్షుడు ఐలి శ్రీనివాస్, మేనేజర్ రమేశ్, నీలేశ్, కార్పొరేటర్ శంకర్ నాయక్, సంక్షేమాధికారి సురేందర్, నాయకులు మామిడి తిరుపతి, రాజయ్య ఉన్నారు.

విండో చైర్మన్‌కు సన్మానం

కాల్వశ్రీరాంపూర్, జూలై 5: కాల్వశ్రీరాంపూర్ పీఏసీఎస్‌కు రాష్ట్రస్థాయి అవార్డు రావడంపై హర్షం వ్యక్తం చేస్తూ సంఘం చైర్మన్ చదువు రాంచంద్రారెడ్డి, సీఈవో కోలేటి శ్రీనివాస్‌ను జడ్పీటీసీ వంగళ తిరుపతిరెడ్డి శుక్రవారం సంఘం కార్యాలయంలో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారి సేవలను ప్రస్తుతించారు.

డీఎల్‌పీవో విచారణ

జూలపల్లి, జూలై 5: పెద్దాపూర్ పంచాయతీ కార్యదర్శి పున్నమయ్య నిధులు దుర్వినియోగం చేశాడని ఆరోపణలు రావడంతో శుక్రవారం పెద్దపల్లి డీఎల్‌పీవో విచారణ చేపట్టారు. కలెక్టర్‌కు నివేదికలు అందజేస్తామని వెల్లడించారు. అలాగే స్వచ్ఛ శుక్రవారంలో భాగంగా జూలపల్లి, నాగులపల్లి గ్రామాల్లో పారిశుధ్య పనులు పరిశీలించారు. ఇక్కడ ఎంపీవో కిరణ్, పంచాయతీ కార్యదర్శులు లచ్చయ్య, పున్నమయ్య, సంపత్ ఉన్నారు.

మత్తు పదార్థాలకు బానిస కావద్దు

ధర్మారం,జూలై5: యువత మత్తు పదార్థాలకు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకోవద్దని పెద్దపల్లి సీఐ ఆర్ క్రిష్ణ ఉద్బోధించారు. గురువారం రాత్రి ఖిలావనపర్తిలో ఎస్ఐ శీలం లక్ష్మణ్ అధ్వర్యంలో 'పల్లె నిద్ర' చేశారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ పల్లెల్లో మాదక ద్రవ్యాల నిర్మూలనకు ప్రజలు సహకరించాలని కోరారు. సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అపరిచితులకు ఫోన్ నంబర్లు, వ్యక్తిగత వివరాలు ఇవ్వద్దన్నారు.

సుందర రామగుండం నిర్మాణమే లక్ష్యం

వినతులు స్వీకరిస్తున్న ఎమ్మెల్యే

కోల్‌సిటీ, జూలై 5: సుందర రామగుండం నిర్మాణమే లక్ష్యమని ఎమ్మెల్యే మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ అన్నారు. శుక్రవారం స్థానిక 26వ డివిజన్ అడ్డగుంటపల్లి, సాధన నగర్, దుర్గానగర్, మార్కండేయ కాలనీ తదితర ప్రాంతాల్లో ఆయన నగర పాలక సంస్థ అధికారులతో కలిసి పర్యటించారు. డివిజన్‌లో దశల వారీగా అన్ని వీధుల్లోనూ భూగర్భ డ్రైనేజీలు, రోడ్లు నిర్మించి అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కాలువలు, రహదారులను ఆక్రమించి చేపట్టిన అన్ని అక్రమ నిర్మాణాలను వెంటనే తొలగించాలని పట్టణ ప్రణాళిక విభాగం అధికారులను ఆదేశించారు. అనంతరం గౌతమిసాయి కళాశాల ప్రాంగణంలో సభ నిర్వహించి ప్రజల నుంచి వినతులు స్వీకరించారు. వన మహోత్సవంలో భాగంగా మొక్కలు పంపిణీ చేశారు. ఇందులో మేయర్ అనిల్‌కుమార్, కమిషనర్ శ్రీకాంత్, కార్పొరేటర్లు మంచికట్ల దయాకర్, మహంకాళి స్వామి, బొంతల రాజేశ్, ముస్తఫా, తాసీల్దార్ కుమారస్వామి, అధికారులు రామన్, మీర్, శంకర్ రావు, కరుణాకర్, అభినవ్ రాంజీ, ట్రాన్స్‌కో ఏఈ మహిపాల్‌రెడ్డి పాల్గొన్నారు.

'స్టాప్ డయేరియా'ను విజయవంతం చేయాలి

పెద్దపల్లి, జూలై 5: జిల్లాలో ఆగస్టు 31 వరకు స్టాప్ డయేరియా ప్రచారాన్ని విజయవంతం చేయాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ అధికారులకు సూచించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఈ కార్యక్రమంపై అధికారులతో సమీక్షించారు. ప్రోగ్రాం ప్రణాళికను డీఎంహెచ్‌వో డాక్టర్ కే ప్రమోద్‌కుమార్, డిప్యూటీ డీఎంహెచ్‌వో కృపాబాయి వివరించారు. 5ఏళ్ల లోపు ఉన్న 62,700 మంది పిల్లలకు ఓఆర్ఎస్ ప్యాకెట్లు పంపిణీ చేస్తామని తెలిపారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ చేతుల పరిశుభ్రతపై అవగాహన కల్పించాలన్నారు. జిల్లా దవాఖాన సూపరింటెండెంట్ డాక్టర్ రమాకాంత్, డీఆర్డీవో ఆర్ రవీందర్, డీపీవో ఆశాలత, డిప్యూటీ డెమో వెంకటేశ్వర్లు ఉన్నారు.

ధర్మారం ఏఎంసీ చైర్మన్‌గా రూప్లా నాయక్

రూప్లానాయక్‌ను అభినందిస్తున్న అడ్లూరి లక్ష్మణ్‌కుమార్

ధర్మారం,జూలై5: ధర్మారం వ్యవసాయ మార్కెట్ కమిటీ పాలక వర్గాన్ని నియమిస్తూ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ప్రిన్సిపాల్ కార్యదర్శి రఘునందన్‌రావు శుక్రవారం ఉ త్తర్వులు జారీ చేశారు. శుక్రవారం వివరాలను ప్రభుత్వ విప్,ధర్మపురి ఎమ్మెల్యే అ డ్లూరి లక్ష్మణ్ కుమార్ వెల్లడించారు. చైర్మన్‌గా లావుడ్యా రూప్లా నాయక్ (లంబాడి తం డా-బి),వైస్ చైర్మన్‌గా అరిగె లింగయ్య (నంది మేడారం) డైరెక్టర్లుగా కొంగ భూమయ్య, ఆవుల శ్రీనివాస్, ఈదుల శ్రీనివాస్, జనగామ తిరుపతి, గంధం మహిపాల్, కోల శ్రీనివాస్, ఆలువాల రాజేశం, వడ్ల కొండ సుమతి, బద్దం గంగా రెడ్డి, కాంపెల్లి రాజేశం, వ్యాపార వర్గం నుంచి ఎలగందుల అశోక్, యాంసాని మహేశ్‌ను నియమించినట్లు లక్ష్మ ణ్ కుమార్ వెల్లడించారు. కాగా శుక్రవారం రాత్రి రూప్లా నాయక్ స్వగ్రామం లంబాడి తండా (బి)కు వెళ్లి నియామక పత్రాన్ని విప్ లక్ష్మణ్ కుమార్ అందజేసి అభినందించారు. ఏఎంసీ చైర్మన్‌గా నియమించిన లక్ష్మణ్‌కుమార్‌కు రూప్లా నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

మంథని డివిజనల్ పంచాయతీ అధికారి సరెండర్

పెద్దపల్లి, జూలై5: మంథని డివిజనల్ పంచాయతీ అధికారి ఏ శంకర్‌ను పంచాయ తీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ, హైదరాబాద్ ఆఫీసుకు సరెండర్ చేస్తూ కలెక్టర్ శ్రీహర్ష శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. శంకర్ సేవలు సంతృప్తికరంగా లేవని భావించిన కలెక్టర్ ఆయన స్థానంలో పెద్దపల్లి డీఎల్‌పీవో వేణుగోపాల్‌ను ఇన్‌చార్జిగా నియమించారు.

బుక్స్ పంపిణీ అనంతరం విద్యార్థులతో వాసవి క్లబ్ సభ్యులు

లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలి

సుల్తానాబాద్,జులై 5: విద్యార్థులు లక్ష్య సాధనకు నిరంతరం శ్రమించాలని వాసవి క్లబ్ సభ్యులు పిలుపునిచ్చారు. శుక్రవారం సుల్తానాబాద్ జడ్పీ గర్ల్స్ హైస్కూల్‌లో 120 మంది విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు. అనారోగ్యంతో బాధపడుతున్న శ్రీనివాస్ కుటుంబానికి రూ. 2016 ఆర్థిక సాయం చేశారు. ఇందులో క్లబ్ అధ్యక్షుడు అక్కినపల్లి సత్యనారాయణ, క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ఎల్లంకి రాజన్న, హెడ్మాస్టర్ శారద, ప్రధాన కార్యదర్శి, కొమరవెల్లి రమేశ్, జోన్ చైర్మన్ సంపత్‌కుమార్